

5లో

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత




# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 17-11-2025

పేజీలు : 6




## త్రిలింగేశ్వరాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

6లో

## ట్రాన్స్ఫార్మర్ అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

* ట్రాన్స్ఫార్మర్ దొంగల ముఠాను ఛేదించిన పోలీసులు
* పలు ట్రాన్స్ఫార్మర్ కాయిల్స్ స్వాధీనం




**ఇందల్వాయి, నవంబర్ 16, (ప్రజా జ్యోతి న్యూస్):** అంతరాష్ట్ర ట్రాన్స్ఫార్మర్ దొంగల ముఠాను పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలం నుండి నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి, దరిపల్లి,డిచ్పల్లి, జక్రాన్ పల్లి, మెండోరా,ముప్కాల్, మోర్తాడ్, బోధన్,నవీపేట్,వర్ని, మండలాల్లో ఎముట కార్యకర్తలు నిర్వహిస్తూ తరువాయి 2లో

## సిపిఐ వందేళ్ల సభను విజయవంతం చేయాలి

* సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి

5లో



## విద్యే ప్రజలకు వెలుగునిచ్చే దీపం
# విద్యాదానం అన్నిటికంటే గొప్పది

* విద్యార్థుల భవిష్యత్తు కోసం స్కిల్ యూనివర్సిటీ
* నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



2లో



## పలువురిని పరామర్శించిన
# ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) : జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ గ్రామం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వంశీ నాయనమ్మ మరణంతో, ఎమ్మెల్యే భూపతిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి నాయనమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వంశి తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారికి ధైర్యం చెప్పి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మరణించిన ఒక కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్నీ "కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు.



## ప్రమాదకరంగా డిచ్‌పల్లి రోడ్డు ప్రాణాతకరంగా
# మారిన ప్రయాణం

* దారులు కాదు.. నరకానికి నకళ్లు..!



నిజామాబాద్ రూరల్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ డిచ్‌పల్లి మండలం నుండి నిజామాబాద్ వెళ్ళే రహదారి నడిపల్లి వద్ద ప్రమాదకరంగా మారిన రోడ్డుపై భారీ గుంతలు. నిత్యం ప్రమాదాలతో ప్రజలు సావాసం అవి దారులు కాదు.. నరకానికి నకళ్లు..! ఏ రోడ్డు చూసినా అడుగడుగునా పెద్ద పెద్ద గుంతలు.. వాటిపై ప్రయాణమంటే ప్రమాదం వైపు పయనమే. మరమ్మతులు చేయకపోవడంతో గుంతలుగా మరి, తారు లేచి, కంకర తేలిన ఆర్అండ్‌బీ రహదారీ.. కచ్చా రోడ్ల కంటే దారుణంగా తయారయ్యాయి. ఒక్కో చోట 50 సెం.మీ.లకుపైగా లోతు, ఐదారడుగుల పొడవు, వెడల్పు ఉన్న పెద్ద గోతులు పడ్డాయి. అయినా విధిలేని పరిస్థితిలో ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణం సాగిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు, ఆటోల్లోనూ, ద్విచక్ర వాహనాలపైనా ప్రయాణించేవారి పరిస్థితి అయితే నిత్యం నరకమే. ప్రమాదాలు జరగకముందే అధికారులు తగు చర్యలు చేపట్టాలని వాహనాదారులు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏదైనా జరగడానికి జరిగితే ప్రభుత్వ అధికారుల బాధ్యత అని ప్రజలు మండిపడుతున్నారు. నిత్యం వేలాది వాహనాలు జిల్లా కేంద్రానికి వెళుతుంటాయి, అధికారులు ఈ రోడ్డుపైనే వెళుతుంటారు వారికి కనబడత లేదా అని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. ప్రమాదం జరగకముందే తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## విద్యే ప్రజలకు వెలుగునిచ్చే దీపం
# విద్యాదానం అన్నిటికంటే గొప్పది

* విద్యార్థుల భవిష్యత్తు కోసం స్కిల్ యూనివర్సిటీ
* నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ రూరల్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) : "విద్య సర్వరోగ నివారిణి.. ప్రతి సమస్యకు పరిష్కారం విద్యలోనే ఉంది" అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ గ్రామ ఉపాధ్యాయుడు జెస్సు వినోద్ కుమార్ పదవీవిరమణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ ప్రజల మనసులు దోచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "అన్ని దానాల కెల్ల విద్యా ధానం గొప్పది. తల్లిదండ్రుల తర్వాత పిల్లల జీవితాలను మార్చేది గురువులే. ఉపాధ్యాయ వృత్తి ఒక మహోన్నతమైన సేవా యజ్ఞం" అని తెలిపారు. అత్యాధునిక ఉద్యోగాల ప్రపంచంలోనిలదొక్కుకోవాలంటే స్కిల్స్ తప్పనిసరి అని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీను ఏర్పాటు చేసిందని ఆయన స్పష్టం చేశారు. "మన విద్యార్థులు ఎక్కడికెళ్లినా తమ ప్రతిభతో, నైపుణ్యాలతో ఉద్యోగాలు సంపాదించగలగాలి... ఇదే మా ప్రభుత్వ లక్ష్యం" అని భూపతిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో విద్యా రంగం నిర్లక్ష్యానికి గురై, విద్యార్థులు చెడు అలవాట్ల బారిన పడ్డారని ఆయన విమర్శించారు. పెండింగ్ బకాయిలను సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యతగా పరిష్కరిస్తోందని పేర్కొన్నారు. పదవీవిరమణ పొందిన జెస్సు వినోద్ కుమార్‌ను అభినందిస్తూ, తెలంగాణ ఉద్యమ కాలంలో తనతో కలిసి పోరాడిన రోజులను ఎమ్మెల్యేస్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు జెస్సువినోద్ దంపతులు, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు అల్జాపూర్ శ్రీనివాస్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, ముప్పగంగారెడ్డి , మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు జి. రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టిఅధ్యక్షుడు జి చిన్నారెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి,పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులునాయకులు అంకం నరేష్, ముఖ్య వ్యాఖ్యాత పోలస రాములు, వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ట్రాన్స్ఫార్మర్ అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

* ట్రాన్స్ఫార్మర్ దొంగల ముఠాను చేదించిన పోలీసులు
* పలు ట్రాన్స్ఫార్మర్ కాయిల్స్ స్వాధీనం

ఇందల్వాయి, నవంబర్ 16,( ప్రజా జ్యోతి న్యూస్ ): అంతరాష్ట్ర ట్రాన్స్ఫార్మర్ దొంగల ముఠాను పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలం నుండి నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి, దరిపల్లి,డిచ్పల్లి, జక్రాన్ పల్లి, మెండోరా,ముప్కాల్, మోర్తాడ్, బోధన్,నవీపేట్,వర్ని, మండలాల్లో ఎముట కార్యకర్తలు నిర్వహిస్తూ ట్రాన్స్ఫార్లను ధ్వంసం చేసి అందులోని కాపర్ కాయిల్స్ దొంగిలించి పారిపోవడం జరిగిందన్నారు. సందర్భంగా అంతరాష్ట్ర దొంగల ముఠా లోని ఏడుగురు సభ్యులలో నుండి ఐదుగురిని శనివారం అరెస్టు చేయడం జరిగిందన్నారు. అట్టి దొంగిలించిన కాపర్ కాయిల్స్ కొన్న ముగ్గురు వ్యక్తులను కూడా అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో గల 101 ట్రాన్స్ఫార్మర్లను పగులగొట్టి అందులో ఉన్న కాపర్ కాయిల్స్ ను దొంగతనాలకు పాల్పడగా 44 కేసులు నమోదు చేయబడినవి ఆయన తెలిపారు. నిజాంబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గారి ఆదేశాల మేరకు ఏసీపి రాజా వెంకట రెడ్డి గారి ఆధ్వర్యంలో స్పెషల్ టీంలను నియమించి తేదీ :15/11/25 నాడు ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం వద్ద అనుమానం వచ్చినా వ్యక్తులను పట్టుకొని తనిఖీ చేస్తుండగా ఈ దొంగల ముఠాను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుంచి 40 కేజీల కాపర్ కాయిల్స్, 5 లక్షల 50 వేల నగదు, రెండు స్కూటీలు, 6 సెల్ ఫోన్, స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కోర్ట్ ముందు హాజరుపచడం జరుగుతుందని ఎస్సై సందీప్ తెలిపారు. ఇట్టి కేసు విషయంలో ఏసీపి రాజ వెంకటరెడ్డి నిజామాబాద్ గారి ఆధ్వర్యంలో ముఖ్యపాత్ర వహించిన డిచ్పల్లి సి.ఐ కే. వినోద్, ఇందల్వాయి ఎస్.ఐ సందీప్, డిచ్ పల్లి ఎస్.ఐ షరీప్, జక్రాన్ పల్లి ఎస్.ఐ మహేష్, సిబ్బంది కిరణ్ గౌడ్, ప్రశాంత్, సందీప్, కీశోర్ కుమార్, సుజిత్, నవీన్, సర్దార్, లను నిజామాబాదు సీ. పి సాయి చైతన్య అభిందించారు.

# లోక్ అదాలత్ లో 4898 కేసులు పరిష్కారం

* **సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన 20,96,406-00 రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు అందజేత**

నిజామాబాద్ రూరల్, నవంబర్ 16 (ప్రజా జోతి) : నిజామాబాద్ జిల్లాలోని స్పెషల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులను , సిబ్బందిని అభినందించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్యగత నెల రోజుల నుండి తేది: 1511 2025 వరకు జరిగిన స్పెషల్ లోక్ అదాలత్ లో భాగంగా , జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన , రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి మరియు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఐ.పి.సి & BNS = 372 కేసులు., సైబర్ క్రైమ్ = 111 కేసులు, ఇపెట్టి = 2064 కేసులు డి.డి & మంవి యాక్ట్ = 2351 మొత్తం = 4898 కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ స్పెషల్ లోక్ అదాలత్ లో భాగంగా నిజామాబాదు



జిల్లా కు సైబర్ క్రైమ్ మరియు వివిధ కేసులలో రాజీ మార్గం చేసినందుకు, సైబర్ క్రైమ్ సిబ్బంది మరియు కోర్టు సిబ్బందిని జిల్లా పోలీస్ కమీషనర్ అభినందించారు. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవడానికి లోక్ అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని , అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్నికేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు. ముఖ్యంగా సైబర్ బాధితులకు సత్వర న్యాయం చేయాలని,టిజిఎస్ సిఎస్ బి [తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో] డైరెక్టర్ శ్రీమతి. శిఖాగోయల్ ఐపిఎస్. గారి ఆధ్వర్యంలో 7 కమీషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు, ప్రతి జిల్లాలో D4C ని ఏర్పాటు చేసి డియస్పి స్థాయి అధికారులచే పర్యాయవేక్షించడం జరుగుతుందన్నారు. నిజామాబాదు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సైబర్ నేరాలలో ఈ స్పెషల్ లోక్ అదాలత్ నందు 111 సైబర్ క్రైమ్ కేసులలో 20,96,40600 రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు ఆర్డర్ కాపీలను సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలెవరైనా సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి గాని, http://cybercrime.gov.in పోర్టల్ నందు లాగిన్ అయి దరఖాస్తు చేయవచ్చు అన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు సైబర్ క్రైమ్ ACP శ్రీ వై. వెంకటేశ్వర్ రావ్ , CI శ్రీ ముఖీద్ పాషా , CCRB CI శ్రీ అంజయ్య , కోర్ట్ డ్యూటీ , సైబర్ సెల్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య అభినందించారు.



## చైన్ మిషన్ నుండి రెండు మోటార్లు దొంగిలించిన దుండగులు

ఇందల్వాయి, నవంబర్ 16, (ప్రజా జ్యోతి న్యూస్): మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ శివారులో మర్రోడుకుంట్ల నిన్న రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వరి కోత కోసే హార్వెస్టర్ చైన్ మిషన్ నుండి రెండు మోటార్లను దొంగిలించినట్లు హార్వెస్టర్ యాజమాని ఆదివారం తెలిపారు. వాటి విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఇందల్వాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ సందీప్ తెలిపారు.

# పూర్వపు విద్యార్థులఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్ రూరల్:నవంబర్,16 (ప్రజా జోతి) : మనకు తెలిసిన వ్యక్తే కొద్ది రోజుల తర్వాత కనిపిస్తేనే ఎంతో ఆనందంగా పలకరించి మాట్లాడుతాం.. అదే 10 సంవత్సరాలు కలిసి చదువుకొని ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం ఎవరి గమ్యంలో వారు వెళ్లి మళ్లీ 27 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలిసి ఆత్మీయ సమ్మేళనంతో అందరూ ఒక్క చోట కలిస్తే ఇక ఆ ఆనందానికి అవధులుండవు... నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు సంక్రాంతి పండుగ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 27 ఏళ్ల తర్వాత కలిసిన వారంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపి, సందడి చేశారు. 1998-99 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వివిధ జిల్లాల్లో స్థిరపడిన వారంతా పాఠశాలకు విచ్చేశారు. ముందుగా ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు....తమతో కలిసి చదివిన నలుగురు స్నేహితులు చనిపోయిన విషయం తెలుసుకుని వారి ఆత్మలకు శాంతి కలగాలని మౌనం పాటించి, నివాళి అర్పించారు. అనంతరం పాఠశాలలో చదువుకున్న నాటి కబుర్లు చెప్పుకున్నారు.. అప్పటి గురువుల బోధనల్ని గుర్తు చేసుకున్నారు. అలనాటి సంగతులను నెమరేసుకొని.. సంతోషంగా గడిపారు.మనకు తెలిసిన వ్యక్తే కొద్ది రోజుల తర్వాత కనిపిస్తేనే






ఎంతో ఆనందంగా పలకరించి మాట్లాడుతాం.. అదే 10 సంవత్సరాలు కలిసి చదువుకొని ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం ఎవరి గమ్యంలో వారు వెళ్లి మళ్లీ 27 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలిసి ఆత్మీయ సమ్మేళనంతో అందరూ ఒక్క చోట కలిస్తే ఇక ఆ ఆనందానికి అవధులుండవు...నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు సంక్రాంతి పండుగ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 26 ఏళ్ల తర్వాత కలిసిన వారంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపి, సందడి చేశారు. 1998-99 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వివిధ జిల్లాల్లో స్థిరపడిన వారంతా పాఠశాలకు విచ్చేశారు. ముందుగా ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు....తమతో కలిసి చదివిన నలుగురు స్నేహితులు చనిపోయిన విషయం తెలుసుకుని వారి ఆత్మలకు శాంతి కలగాలని మౌనం పాటించి, నివాళి అర్పించారు. అనంతరం పాఠశాలలో చదువుకున్న నాటి కబుర్లు చెప్పుకున్నారు.. అప్పటి గురువుల బోధనల్ని గుర్తు చేసుకున్నారు. అలనాటి సంగతులను నెమరేసుకొని..సంతోషంగా గడిపారు.






# రూ.10 వేలకే

## 2.10 ఎకరాల భూమి అవకాశమా?

* **బస్వన్నపల్లి రైతు వినూత్న లక్కీడ్రా పద్ధతి రైతుల్లో ఆసక్తి పెంచింది**

రాజంపేట, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) : రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన రైతు రాజు ప్రకటించిన లక్కీడ్రా ప్రస్తుతం మండల వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఒక్కో కూపన్ ధరను రూ.10 వేలుగా నిర్ణయించి, 2 ఎకరాలు 10 గుంటల వ్యవసాయ భూమిని డ్రా ద్వారా అందించనున్నట్లు ఆయన తెలిపారు. రైతు రాజు ప్రజా జ్యోతితో మాట్లాడుతూ, "ఆర్థిక ఇబ్బందులు కారణంగా భూమిని విక్రయించాలని నిర్ణయించుకున్నాను. నేరుగా అమ్మకానికి బదులుగా లక్కీడ్రా పద్ధతిలో అందిస్తే మరింత మంది రైతులకు అవకాశం ఏర్పడుతుందని భావించాను" అని చెప్పారు. భూమి బీటీ రోడ్డు పక్కనే ఉండి, పూర్తి సౌకర్యాలు కలిగిన ప్రైమ్ లొకేషన్‌గా ఉండటంతో కొనుగోలుదారుల్లో పెద్ద ఆసక్తి నెలకొంది. అదేవిధంగా ఈ భూమి నల్ల రాయుడు మట్టితో ఉండటం వల్ల రెండు పంటలు సాగు చేసుకునేందుకు పూర్తిగా అనుకూలమని ఆయన తెలిపారు. రైతు రాజు ప్రకారం, మొత్తం 500 కూపన్లు అమ్ముడైన తరువాతే డ్రా నిర్వహించబడుతుంది. రిజిస్ట్రేషన్ ఖర్చులు విజేత భరించాలని స్పష్టం చేశారు. స్థానిక రియల్ ఎస్టేట్ వర్గాల అంచనా ప్రకారం ఈ భూమి మార్కెట్ విలువ సుమారు రూ.35 లక్షలు వరకు ఉండే అవకాశం ఉంది. ఈ లెక్కన లక్కీడ్రా పూ ర్తయితే రైతు రాజుకు మార్కెట్ విలువకంటే ఎక్కువ లాభం దక్కే అవకాశముంటుందని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఇదే సమయంలో ప్రజల్లో కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. డ్రా పారదర్శకత ఎలా ఉంటుంది? 500 కూపన్లు ఎప్పుడు పూర్తవుతాయి? డ్రా రద్దైతే రీఫండ్ ఎలా చేస్తారు? వంటి ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అయినా ఈ అనుమానాలను పక్కనపెట్టిన రైతు రాజు మాత్రం ధైర్యంగా వ్యవహరిస్తూ, 2026 సంక్రాంతికల్లా డ్రా నిర్వహి స్తానని ప్రకటించారు. దీంతో బస్వన్నపల్లి లక్కీడ్రా మాత్రమే కాదు, సమీప గ్రామాల్లో కూడా ప్రధాన చర్చవిషయంగా మారింది.



## సీఎంఆర్ చెక్కులు పంపిణీ

రామారెడ్డి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గొడుగుంబరి తాండ గ్రామం లో మాలోత్ సరోజ కు 60 వేల రూపాయల చెక్కును,రెడ్డి పేట గ్రామ నికి చెందిన వడ్ల లత 60 వేల చెక్కును మాజీ జెడ్పీటీసీ జిల్లా ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ రెడ్డి నాయక్,మండల ప్రధాన కార్యదర్శి రగోతం రెడ్డి, మాజీ సర్పంచ్ పరమేష్, ఈ చెక్కులను అందజేయడం జరిగింది.

## కామారెడ్డి మండలం..
## ఇస్రోజీవాడి గ్రామంలో కుక్కల దాడి

*** పది గొర్రెల మృతి – కాపరులకు భారీ నష్టం**



కామారెడ్డి రూరల్, నవంబర్ 16, ప్రజా జ్యోతి :కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి చెట్టుకూరి సాయిలుకు చెందిన పది గొర్రెలు గ్రామంలో కుక్కల దాడికి మృతి చెందాయి గ్రామంలో అర్ధరాత్రి సమయంలో చోటుచేసుకున్న కుక్కల దాడి గ్రామంలో కలకలం రేపింది. కాపరులకు జీవనాధారమైన పది గొర్రెలపై కుక్కలు దాడి చేసి చంపివేయడంతో 80 లక్షల నష్టం వాటిల్లింది భారీ నష్టం వాటిల్లింది.ఈ సంఘటనను ఉదయం తెలిసిన గ్రామస్థులు, కాపరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుకోని ఈ ఘటనతో కాపరులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం పరిహారం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుదాఘాతానికి
## గుర్రై పశువు దుర్మరణం

కామారెడ్డి రూరల్, నవంబర్ 16, ప్రజా జ్యోతి : కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో విద్యుత్ గతానికి పశువు మరణించింది మేత మేస్తూ ఉన్న పశువు ఒక్కసారిగా అరిచింది అది గమనించిన యజమాని శ్యామరావ్ కట్టెతో విద్యుత్ తిగలకు తీసాడు అంతలోనే పశువు మరణించింది దాంతో శ్యామ్ రావ్ వారి కుటుంబీకులు కన్నీరుమున్నీరు అయ్యరూ ఇంట్లో పిల్లలగా చూసుకున్న నెల అయితే దూడకు జన్మనిస్తుండే అంటూ ఆవేదన వ్యక్తం చేశారు విద్యుత్ అధికారులు లైన్ మెన్



గ్రామ ఇన్చార్జ్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు శ్యామరావ్ మాకు న్యాయం చేయండి అని అధికారులను కోరారు.

## జాతీయస్థాయి ఎన్సీఈఆర్టీ జెండర్ కన్సర్న్ శిక్షణ శిబిరానికి
# చిన్న మల్లారెడ్డి ఉపాధ్యాయుడు ఎంపిక

కామారెడ్డి రూరల్ , నవంబర్ 16 ప్రజా జ్యోతి : జాతీయస్థాయిలో ఎన్సీఈఆర్టీ , న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "జెండర్ కన్సర్న్స్ ఇన్ ఎడ్యుకేషన్ - ఇన్క్లూడింగ్ ట్రాన్స్‌జెండజి జి కన్సర్న్స్ ఇన్ ది లైట్ ఆఫ్ ఎన్ ఈ పి-2020" నాలుగు రోజుల ప్రత్యేక శిక్షణా శిబిరానికి, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఐదుగురు ఉపాధ్యాయులు ఎంపిక చేసింది. అందులో చిన్నమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ పి.ప్రవీణ్ కుమార్ ఒకరుగా ఎంపికయ్యారు.




ఈ శిక్షణ కార్యక్రమం నవంబర్ 18 నుండి 21 వరకు న్యూ ఢిల్లీలోని ఎన్సీఈఆర్టీ ప్రధాన కార్యాలయంలో జరగనుంది. విద్యలో లింగసంబంధ సమస్యలు, సమానత్వ దృక్పథం, ట్రాన్స్‌జెండర్ విద్యార్థులకు సంబంధించిన శిక్షణ అంశాలపై లోతైన అవగాహన కలిగించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఎన్సీఈఆర్టీ నియమాల ప్రకారం ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రయాణభత్యం మరియు ఉచిత వసతి సదుపాయాలు అందించనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో శిక్షణ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయుని ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సాయిరెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తపరిచారు.

# ఈనెల 19 వరకు రేషన్ బియ్యం పంపిణీ

*** దోమకొండ తహశీల్దార్ సుధాకర్ సూచనలు**

దోమకొండ, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) : దోమకొండ మండల పరిధిలో రేషన్ షాపుల ద్వారా ఈనెల 19 వరకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేపట్టాలని తహశీల్దార్ సుధాకర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే బియ్యం తీసుకున్న లబ్ధిదారులకు పంపిణీ వివరాలు వెంటనే తెలియజేయాలని, ఎవరూ సమాచారం కోసం తిరుగుతూ ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేషన్ డీలర్లు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని, ఏ విధమైన నిర్లక్ష్యానికీ తావు ఇవ్వబోవద్దని హెచ్చరించారు. రేషన్ పంపిణీ ప్రగతిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని అధికారులు, డీలర్లకు తహశీల్దార్ ఆదేశాలు జారీ చేశారు.






# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల న్యాయసాధన దీక్ష

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీల న్యాయ సాధన దీక్ష కామారెడ్డి లోని నిజాంసాగర్ చౌరస్తాలో కానిస్టేబుల్ కిష్టయ్య ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు న్యాయ బద్ధమైనవని అసలైతే బీసీలకు జనాభా ప్రాతిపదికన 60 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని కానీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతానికి కట్టుబడి ఉండి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది లేకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులను హెచ్చరించడం జరిగింది. దీక్షా శిబిరాన్ని సందర్శించిన తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామని సుదర్శన్ బీసీ జేఏసీ కి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బీసీ జేఏసీ నాయకులు చింతల శంకర్ నేత,తుమ్మ మచ్చేందర్, రాజీవ్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్,శ్రావణ్ , దినేష్, పెంటయ్య, శీలసాగర్, ఇర్ఫాన్ సాప శివరాములు, నీల నాగరాజు, లక్ష్మణ్ యాదవ్, సూర్య మల్లేష్ మల్లన్న,చాకలి రాజయ్య, మంజుల, బాజా లలిత, యమునా, నాగమణి మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల సభను విజయవంతం చేయాలి

* **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి**




కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 16, (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా కేంద్రం లో ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద భారీ ర్యాలీ మరియు బహిరంగ సభ రాత్రి 8 గంటలకు నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభకు కామారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి . ఎల్. దశరథ్ అధ్యక్షత వహించగా ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని దేశంలో ఇప్పటివరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందిందని సిపిఐ త్యాగం వెలకట్టలేనిదని నిజాం పాలను వ్యతిరేకంగా అనేక పోరాటాలు తెలంగాణ ఉద్యమం పోరాటాలు సాయుధ పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీని అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో అనేక సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని ఆమె అన్నారు డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే వందల సంవత్సరాల సభను విజయవంతం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంబానీ ఆదరణలకు కేంద్ర ప్రభుత్వం దేశాన్ని మరోసారి తాకట్టు పెడుతుందని అదేవిధంగా నిత్యవసర ధరలు అనేక ప్రజా సమస్యలు పట్టించుకోకుండా హిందుత్వం ఏజెండగా పనిచేస్తుందని అలాగే ప్రజల కోసం పనిచేస్తున్న నక్సలైట్ పార్టీ నాయకులను పట్టుకొని చంపుతున్నారని అడివిలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పి అమిత్ షా మోడీ లు భారతదేశాన్ని మరోసారి అంబానీ ఆదానిచేతిలో కార్పొరేట్ శక్తుల చేతులు పెట్టారని కనీసం ఉద్యోగాలు లేక నిరుద్యోగులు యువకులు ప్రజలు పట్టణాల్లో కూలీలుగా మారారని ఆమె అన్నారు అన్ని రంగాలను ప్రైవేటీకరిస్తూ ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సలైట్ పేరుతో అరెస్టు చేయడం ఎన్కౌంటర్లు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో భారీ వర్షంతో రైతు పంటలు వర్షంతో దెబ్బతిన్న ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నష్టపోయిన ప్రజలకు ఇప్పటివరకు ఎలాంటి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి సహకరించలేదని ఆమె అన్నారు అదేవిధంగా ముందు ముందు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు ఆదివారం కామారెడ్డి తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు పనిహారం రంగాచారి కి కామారెడ్డి మున్సిపల్ వద్ద నివాళులర్పించి అనంతరం నిజం సాగర్ చౌరస్తా చాకలి ఐలమ్మకు నివాళులర్పించి రెండవ రోజు జాతరలు కామారెడ్డిలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి పాటలతో కామారెడ్డి జిల్లా ప్రజలను ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లాఖాద్రి సిపిఐ రాష్ట్ర నాయకులు.భూమయ్య , సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దుబాస్ రాములు సిపిఐ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ .రాజు రెడ్డి ఎం. దేవయ్య జి. మల్లేష్ ఎం రాజమణి ఎండి రఫీక్ సురేష్ దేవరాజు లక్ష్మణ్ రమేష్ నర్సింలు సందీప్ నాగమణి స్వప్న రేఖ ఈశ్వర్ రాములు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి ఉప్పలయ్య బృందం పాల్గొనడం జరిగింది జిల్లా నుండి ప్రజాసంఘాల నుండి కార్మిక సంఘాల నుండి బస్సు జాతరలో పాల్గొనడం జరిగింది.



# అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

నాగిరెడ్డిపేట్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి తాండూర్ గ్రామానికి చెందిన గంగాధర్ గురుస్వామి రూ.50వేల విరాళం అందజేసినట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలా ధారులు భీమ్ రెడ్డి,వంశీకృష్ణ గౌడ్, రామ్ గోపాల్ రెడ్డి, సిద్ధు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరి శాలివాహన ఆత్మీయ సమ్మేళనం

బిక్కనూరు, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన మెజీషియన్ సంతోష్ ఆదివారం రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో కుమ్మరి శాలివాహన ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా మ్యాజిక్ షో తో పాటు యాంకరింగ్ తో అలరించాడు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్, ఎన్నారై గీత, కొలిచం రాజేశ్వరి, విజయ, బ్రహ్మయ్య, నవీన్, దారిపల్లి వీరబాబు, కె ఎస్ పి టి సభ్యులు పాల్గొన్నారు.



# గాంధారి మండలంలో కందిపంటపై పురుగుల విజృంభణతో రైతులు ఆందోళన



గాంధారి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన కంది పంట పూత దశలోకి ప్రవేశించి కళకళలాడుతున్న సమయంలోనే పురుగుల దాడికి గుర వుతోంది. వాతావరణ మార్పులు తీవ్రంగా ప్రభావం చూపడంతో పంటపై పురుగుల విజృంభణ పెరిగిందని రైతులు పేర్కొంటున్నారు.పంటను రక్షించుకు నేందుకు రైతులు క్రిమిసంహారక మందుల పిచికారీకి చేస్తున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు కూడా పంట పరిశీలనలు చేపట్టి, రైతులకు సరైన సమయంలో మందుల వినియోగం, రక్షణ చర్యలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని స్థానిక రైతులు అభిప్రాయపడుతున్నారు.

### ఇమ్మడి రవికి కోట్ల రూపాయల ఆదాయం...

# అప్పులతో తండ్రి సతమతం!

ప్రముఖ మూవీ పైరసీ వెబ్‌సైట్ ‘ఐబొమ్మ’ సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్మడి రవి అరెస్ట్ వ్యవహారంపై అతని తండ్రి ఇమ్మడి చిన్న అప్పారావు స్పందించారు. తన కొడుకు చేసిన పనిని తీవ్రంగా ఖండించిన ఆయన, ప్రభుత్వాన్ని సవాల్ చేస్తే పరిణామాలు ఎదుర్కోవాల్సిందేనని వ్యాఖ్యానించారు. కొడుకు కోట్లు సంపాదించాడని వార్తలు వస్తున్నా, తాను మాత్రం విశాఖపట్నంలోని ఓ చిన్న ఇంట్లో సాధారణ జీవితం గడుపుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి అయిన చిన్న అప్పారావు మీడియాతో మాట్లాడుతూ.. తన కొడుకు అరెస్ట్ విషయం గ్రామస్థులు, వార్తల ద్వారానే తెలిసిందని చెప్పారు. “మా వాడు ఏదో ‘నెట్‌వర్క్’ బిజినెస్ చేస్తున్నాడని అనుకున్నాను తప్ప, ఇలాంటి పనుల్లో ఉన్నాడని నాకు తెలియదు,” అని ఆయన తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా రవి గత రెండేళ్లుగా ఇంటికి రావడం లేదని, అతనితో సంబంధాలు కూడా తెగిపోయాయని పేర్కొన్నారు. రవికి వివాహమై ఒక పాప ఉందని, కానీ ప్రస్తుతం భార్యతో విడిగా ఉంటున్నాడని వివరించారు. తాను అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నానని, ప్రస్తుతం నెలవారీ మందుల ఖర్చులకు కూడా ఇబ్బంది పడుతున్నానని చిన్న అప్పారావు వాపోయారు.



## గొప్ప ప్రజా నేత అనిపించుకున్న: ఎమ్మెల్యే

* **ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన**
* **సమస్య వస్తే నేనున్నానంటూ ఉన్న ఎమ్మెల్యే**
* **ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో**

భిక్కనూరు, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలం జంగంపల్లి శివారులో ఆదివారం 44వ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం బైకును ఢీకొట్టడంతో ఒక వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు. దోమకొండలో కార్యక్రమం ముగించుకొని తిరిగి వస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గాయపడిన క్షతగాత్రుని గుర్తించి వాహనాన్ని ఆపి పరామర్శించి అనంతరం అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో జిల్లాలోని ప్రజలు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మంచి మనసుని కొనియాడారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యని పరిష్కరించడంలో ముందుంటున్నాడు అని హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ ఎటువంటి సమావేశాలు ఏర్పాటు చేసిన ఆయన ప్రజలతో చెప్పే ఒకే ఒక్క మాట ఏ సమస్య వచ్చినా నేను ఉన్నాను అనే ధైర్యాన్ని ప్రజల్లో నింపుతున్నాడు. పార్టీలకతీతంగా సేవలందించడంలో ఆయన స్టైలే వేరు అంటున్నా బిజెపి కార్యకర్తలు.

## అనైతిక చర్యలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవు

* **ఏ. విశ్వనాథం, కానిస్టేబుల్ పై సస్పెషన్ వేటు.**
* **జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) : కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఏ.విశ్వనాథం, పోలీసు కానిస్టేబుల్ 2078 (ప్రస్తుతం గాంధారి పోలీస్ స్టేషన్) కామారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఉన్న ఒక బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనం (టీఎస్0909 జి.ఎల్ టిఆర్ 6686)ను ఎలాంటి అనుమతి లేకుండా బయటకు తీసుకువెళ్లి తన వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించడమే కాకుండా ప్రశాంత్ అనే వ్యక్తికి చెందిన ఒక మెకానిక్ షాప్ వద్ద ఉంచినాడు. పోలీసు స్టేషన్ లో ఉన్న వివిధ రకాల వాహనాలను చెక్ చేస్తున్న విషయం తెలుసుకున్న ఏ.విష్వనాథం, పోలీసు కానిస్టేబుల్ 2078 ఆదివారం ఉదయం సమయంలో ఆ వాహనాన్ని తిరిగి తీసుకువచ్చి కామారెడ్డి పోలీస్ స్టేషన్ లో నిలిపి వెళ్లిపోయారు. ఈ విషయం జిల్లా ఎస్పీకి నివేదిక రావడముతో ఏ. విశ్వనాథం,పోలీసు కానిస్టేబుల్ చేసిన చర్య అత్యంత అభ్యంతరార్ధకమైనదని మరియు పోలీసు శాఖ ప్రతిష్టను అగౌరవపరిచే విధంగా ఉన్నందున సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ..... ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత ఉన్న ప్రతి పోలీసు సిబ్బంది నిజాయితీ, నైతికత, నియమాలను తప్పకుండా పాటించాలి. స్టేషన్‌కు చెందిన వాహనాన్ని అనుమతి లేకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం పూర్తిగా అనైతికం మరియు విధులకు విరుద్ధం. ఇలాంటి చర్యలపై ఎలాంటి సడలింపు ఉండదు. క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవు".

# మద్యం సేవించిన డ్రైవర్ల పై అగ్గిపిడుగు అయిన ఎస్పీ రాజేష్ చంద్ర

* **ఇంకా పటిష్టం కానున్న రోడ్డు భద్రత నియమాలు**
* **మధ్య సేవించి వాహనం నడిపితే ఉపేక్షించేది లేదు**

భిక్కనూరు, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు 44వ జాతీయ రహదారి పైన 15వ తారీకు రాత్రి 9:40 ప్రాంతంలో కామాక్షి ట్రావెల్స్ డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ రోడ్డు లో ఉన్న డ్రమ్ములను ఢీకొట్టడంతో బస్సు ఎడమ పక్కకు ఒరగడం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఘటనాస్థలిలోనే ఎస్సై ఆంజనేయులు బస్సును సీజ్ చేసి ట్రావెల్ డ్రైవర్ పైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరిగింది. బస్సులో 30 మంది ప్రయాణికులను సురక్షితంగా తరలించారు. ఇటీవల జరుగుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సుల ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి




వాహనం నడుపుతున్నట్టుగా అనుమానం వచ్చిన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవలసిందిగా తెలియజేశారు. నిర్లక్ష్య డ్రైవింగ్ మరియు మద్యం సేవించి డ్రైవ్ చేసే వాహనదారుల పైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రజా భద్రత రిత్యా ఒకరి నిర్లక్ష్యం మరొకరి ప్రాణాలకు ముప్పు కాకూడదని, వాహనలు నడిపే డ్రైవర్లు రోడ్డు నిబంధనలను తెలుసుకొని మసులుకోవాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.



# త్రిలింగేశ్వరా ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

నాగిరెడ్డిపేట్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): జిల్లాలోనే ప్రాచీన మహిమన్విత శైవ క్షేత్రమైన తాండూర్ త్రిలింగేశ్వరా ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్మ దత్తు ఓ ప్రకటనలో తెలిపారు.కార్తీక మాసం చివరి వారం కావడంతో ఆలయంలో 18వ తేదీ మంగళవారం రోజు సామూహిక సత్యనారాయణ



వ్రతాలను నిర్వాహస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదలు స్వీకరించాలని ఆయన తెలిపారు. సత్యనారాయణ వ్రతములో కూర్చునే దంపతులు ముందుగా పేరు నమోదు చేసుకోవాలని నమోదు చేసుకున్న దంపతులు మంగళవారం ఉదయం 8 గంటల వరకు ఆలయం వద్దకు చేరుకోవాల్సిందిగా ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు పేర్కొన్నారు.